క్లుప్తంగా

ఎస్ఆర్ఐటీ విద్యార్థులకు ఉద్యోగాలు



ఉద్యోగాలు సాధించిన విద్యార్థులు

బుక్కరాయసముద్రం: మండలంలోని రోటరీపురంలో ఉన్న ఎస్ఆర్ఐటీ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ చదువుతున్న 12 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ బాలక్రిష్ణ తెలిపారు. ఇటీవల కర్నూలు జిల్లాలోని టెక్సిస్ సెంటర్‌లో టీసీఎస్ ఆన్ క్యాంపస్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా 540 మంది విద్యార్థులు రాత పరీక్షకు హాజరయ్యారు. అనంతరం హైదరాబాద్‌లో టీసీఎస్ కార్యాలయంలో ఆఫ్‌లైన్ మోడ్‌లో నిర్వహించిన ముఖాముఖి ఇంటర్వ్యూల్లో 12 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. వీరికి రూ.3.6 ఎల్‌పీఏ ప్యాకేజీ ఉంటుందన్నారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్‌తోపాటు టీపీఓ డాక్టర్ రంజిత్‌రెడ్డి, యాజమాన్యం అభినందించారు.

అభివృద్ధి పనులకు 'కౌన్సిల్' ఆమోదం



మాట్లాడుతున్న చైర్‌పర్సన్ భవాని

గుంతకల్లుటౌన్: పట్టణంలోని వివిధ వార్డుల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. సోమవారం సాయంత్రం మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్.భవాని అధ్యక్షతన సాధారణ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. పట్టణంలో 14, 15వ ఆర్థిక సంఘం, సాధారణ నిధులతో పనులు చేపట్టినప్పటికీ పెండింగ్‌లో ఉన్న బిల్లులను మున్సిపాలిటీకి 15వ ఆర్థిక సంఘం (2వ ఇన్‌స్టాల్‌మెంట్) కింద మంజూరైన రూ.4.04 కోట్లను ఖర్చుచేయడానికి కౌన్సిల్ తీర్మానం చేసింది. కౌన్సిలర్లు లింగన్న, చాంద్‌బాషా మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో సంక్షేమం, అభివృద్ధి జరిగిందన్నారు. కృపాకర్, పవన్‌గౌడ్ మాట్లాడుతూ వార్డుల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేయించాలని కోరారు. సభ్యులడిగిన సమస్యలను త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజనీర్ గురప్పయాదవ్‌కు చైర్‌పర్సన్ సూచించారు. అభివృద్ధి పనులతో కూడిన అజెండాను కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది. కార్యక్రమంలో కమిషనర్ వెంకటరమణయ్య, వైస్ చైర్‌పర్సన్ మైమూన్, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

రోడ్డు పనులకు భూమిపూజ



జేసీబీతో పనులు ప్రారంభిస్తున్న దృశ్యం

పామిడి: మండలంలోని ఎద్దులపల్లిలో సోమవారం ఎండీఎఫ్ కింద రూ.30 లక్షలతో నిర్మించే రోడ్డు పనులకు భూమిపూజ నిర్వహించారు. ఎద్దులపల్లి బస్టాండ్ నుంచి గ్రామంలోని హెచ్ఎల్‌సీ కెనాల్ వరకూ రూ.15 లక్షలతో నిర్మిస్తున్న వంద మీటర్ల నిడివిగల రోడ్డు పనులు ప్రారంభించారు. అలాగే రూ.15 లక్షలతో ఎద్దులపల్లి నుంచి కొప్పలకొండ గ్రామ పొలాలకు సంబంధించి 3.5 కిలోమీటరు మేర చేపట్టిన మట్టి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో మాజీ ప్రెసిడెంట్ చుక్కలూరు రామకృష్ణారెడ్డి, నాయకులు రామచంద్రారెడ్డి, వెంకట్రామిరెడ్డి, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

కౌన్సిల్ అత్యవసర సమావేశం



కౌన్సిల్ సమావేశ దృశ్యం

గుత్తి: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో సోమవారం కౌన్సిల్ అత్యవసర సమావేశం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు, చైర్‌పర్సన్ వన్నూర్‌బీ ఆధ్వర్యంలో కౌన్సిల్ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు 15వ ఫైనాన్స్ కమిషన్ నిధులు గురించి చర్చించారు. 15వ ఫైనాన్స్ కమిషన్ ద్వారా రూ.36.30 లక్షలు మంజూరవడంతో.. వాటిని ఏఏ పనులకు వెచ్చించాలో తీర్మానం చేశారు.

హుండీ కానుకల లెక్కింపు

యాడికి: పెద్దపప్పూరు మండలంలోని చిన్నపప్పూరులో ఉన్న అశ్వత్థంలో మాఘమాసం ఐదో ఆదివారం తిరునాల సందర్భంగా భక్తులు హుండీలో వేసిన కానుకలను సోమవారం దేవదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణ, ఆలయ కమిటీ చైర్మన్ చిక్కేపల్లె శ్రీనివాసరెడ్డి, ఈఓ సుబ్రమణ్యం నేతృత్వంలో లెక్కించారు. తాత్కాలిక హుండీల నుంచి రూ.2,09,081, శాశ్వత హుండీల నుంచి రూ 99,213 ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

ప్రజల పక్షానే జగనన్న ప్రభుత్వం



నార్పల మండలం నడిమిదొడ్డిలో ప్రచారం చేస్తున్న సమన్వయకర్త ఎం.వీరాంజనేయులు, ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ, పైలా



శింగనమల మండలంలో హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఆలూరు సాంబశివారెడ్డి, సమన్వయకర్త వీరాంజనేయులు, సర్పంచ్ సరోజమ్మ,

- సమన్వయకర్త ఎం.వీరాంజనేయులు, ఎమ్మెల్యే శంకర్‌నారాయణ
- నార్పల మండలంలో ప్రచారం

నార్పల: రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తోందని వైఎస్సార్‌సీపీ శింగనమల సమన్వయకర్త ఎం.వీరాంజనేయులు, పార్లమెంట్ సమన్వయకర్త, ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ అన్నారు. సోమవారం మండలంలోని మద్దలపల్లి, నాయనపల్లి, వెంకటాంపల్లి, గడ్డం నాగేపల్లి, నడిమిదొడ్డి, కేసేపల్లి, కురుగానపల్లి, కర్ణపుడికి, పుల్సలనూతల, బొందలవాడ, నిలువురాయి, చామలూరు గ్రామాల్లో వారు పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, రాష్ట్ర ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, నియోజకవర్గ పరిశీలకుడు తాడిపత్రి రమేష్‌రెడ్డితో కలసి పర్యటించారు. వారు ఆయా గ్రామాలకు చేరుకోగానే గ్రామస్తుల డప్పు వాయిద్యాల నడుమ బాణసంచా కాలుస్తూ ఘన స్వాగతం పలికారు. ఆ గ్రామాల్లో ప్రతి ఇంటికీ వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వారు వివరించారు. వారు మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారన్నారు. హామీలన్నీ నెరవేర్చిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎంఎస్ఎంఈ డైరెక్టర్ నిట్టూరు రఘునాథ్‌రెడ్డి, ఎంపీపీ నాగేశ్వరావు, సొసైటీ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి, ఎంపీటీసీ శంకర్ యాదవ్,నాయకులు మొరుసు రామణారెడ్డి, సంజీవరెడ్డి,భాస్కర్‌రెడ్డి, డొక్కా క్రిష్ణ, బండి లలితా కళ్యాణి, కపాడం రాజు, నారాయణ, కేశవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం కృషి

శింగనమల: గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త వీరాంజనేయులు అన్నారు. మండలంలోని పోతురాజుకాల్వ-సోదనపల్లి గ్రామాల మధ్య ఉన్న మరవవంకపై పీఎంజీఎస్‌వై పథకం కింద రూ.6.32 కోట్లతో హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి సోమవారం సర్పంచ్ సరోజమ్మతో కలసి వారు భూమి పూజ చేశారు. వారు మాట్లాడుతూ ఇప్పటికే సలకంచెరువు నుంచి పోతురాజుకాల్వ, తాడిపత్రి రోడ్డు వరకూ తారు రోడ్డు వేశామన్నారు. సోదనపల్లి-పోతురాజుకాల్వ గ్రామాల మధ్య ఉన్న మరవవంకపై బ్రిడ్జి లేకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. సమస్యను ఎంపీ తలారి రంగయ్య దృష్టికి ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి తీసుకువచ్చారన్నారు. ఆయన ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడంతో.. ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తి అయితే చుట్టుపక్కల గ్రామాల ప్రజల రాకపోకలకు ఎటువంటి ఇబ్బంది ఉండదన్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ డైరెక్టర్ బొమ్మన శ్రీరామిరెడ్డి, సోదనపల్లి సర్పంచ్ బొమ్మన గోపాలురెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు నాగన్న, శ్రీనివాసులు, నరసింహారెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

'చేయూత'తో మహిళలకు భరోసా



తాడిపత్రిలో మహిళలకు వైఎస్సార్ చేయూత మెగా చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యేలు కేతిరెడ్డి పెద్దారెడ్డి, శంకరనారాయణ, పైలా నరసింహయ్య



యాడికి మండలం కోనుప్పలపాడులో ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రి రూరల్: వైఎస్సార్ చేయూత'తో మహిళలకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆర్థిక భరోసా కల్పించారని ఎమ్మెల్యే పెద్దారెడ్డి అన్నారు. పట్టణంలోని మార్కెట్ యార్డులో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో మహిళలకు చేయుత చెక్కులను ఎమ్మెల్యే అందచేశారు. పట్టణంలో 4,537 మంది లబ్ధిదారులకు రూ.8.51 కోట్లు, మండలంలో 3,168 మందికి రూ.5.94 కోట్ల విలువ చేసే చెక్కులను ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్లమెంట్ ఇన్‌చార్జ్ శంకర్‌నారాయణ, జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య తదితరులు పాల్గొన్నారు.

సాంస్కృతిక భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

తాడిపత్రి పట్టణంలో ఉన్న రజక కల్యాణమండపంలో సాంస్కృతిక భవనాన్ని సోమవారం ఎమ్మెల్యే పెద్దారెడ్డి ప్రారంభించారు. రూ. 10 లక్షల వ్యయంలో భవనాన్ని నిర్మించారు. కార్యక్రమంలో నాయకులు రంగన్న, డీపీ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే సంక్షేమం, అభివృద్ధి

యాడికి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం మండలంలోని కోనుప్పలపాడు, పుప్పాల గ్రామాల్లో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, ఆరోగ్య కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఒక్కో పంచాయతీలో సుమారు రూ.కోటి వ్యయంతో భవనాలను నిర్మించిందన్నారు. ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించారన్నారు. జగన్‌కు మరోసారి ప్రజలు అవకాశమిస్తే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని, టీడీపీని గెలిపిస్తే పథకాలు రద్దు అవుతాయన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్, బీజేపీ ఒక్కటై మోసాల మేనిఫెస్టోతో ముందుకొస్తున్నాయని, ప్రజలు వాటిని నమ్మొద్దన్నారు. పుప్పాల గ్రామంలో సచివాలయం, ఆర్‌బీకే, ఆరోగ్య కేంద్ర భవనాలకు స్థలం ఇచ్చిన దాత చెంచు రామచంద్రను ఎమ్మెల్యే సత్కరించారు.

సీతారాముల ఆలయ భవనానికి భూమి పూజ

మండలంలోని భోగాలకట్ట గ్రామంలో రూ.10 లక్షల టీటీడీ నిధులతో నిర్మించనున్న సీతారాముల ఆలయానికి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నగరూరు సర్పంచు రుక్మాందరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, జెడ్పీ మాజీ సభ్యుడు వెంకటరామిరెడ్డి, నాయకులు బాలా రమేష్ బాబు, భోగాతి బ్రహ్మానందరెడ్డి, కోనా వెంకటశివారెడ్డి, కోనా జగదీశ్వర రెడ్డి, బాలగంగయ్య, హనుమంతరెడ్డి, దేవేంద్ర, ప్రసాద్, లక్ష్మీరంగారెడ్డి, ఈశ్వర రెడ్డి, సుదర్శన్, ఆదినారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తలారిచెరువులో జగనన్న గృహాల పండుగ



జగనన్న కాలనీలో రిజిస్ట్రేషన్ పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రిటౌన్: మండలంలోని తలారిచెరువులో జగనన్న గృహాల ప్రారంభోత్సవం పండుగను తలపించింది. గ్రామంలో జగనన్న కాలనీలో సోమవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి లబ్ధిదారుల నూతన గృహాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. సొంతింటి కల నెరవేతున్నందుకు లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. లబ్ధిదారులకు ఎమ్మెల్యే రిజిస్ట్రేషన్ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకటరెడ్డిపల్లి పుల్లారెడ్డి, మండల కన్వీనర్ పల్లె నాగేశ్వరెడ్డి, మార్కెట్‌యార్డ్ వైస్ చైర్మన్ ఓబులరెడ్డి, ఆలూరు రామేశ్వరెడ్డి, గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు గోవర్ధన్‌రెడ్డి , హరినాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అక్కచెల్లెమ్మల ఆర్థిక ప్రగతే లక్ష్యం



'వైఎస్సార్ చేయూత' లబ్ధిదారులకు మెగా చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్, జిల్లా అధ్యక్షుడు పైలా

గుంతకల్లుటౌన్/రూరల్: అక్కచెల్లెమ్మల ఆర్థిక ప్రగతే జగనన్న ప్రభుత్వ లక్ష్యమని గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం కౌన్సిల్ హాల్‌లో నాలుగో విడత వైఎస్సార్ చేయూత కార్యక్రమం నిర్వహించారు. గుంతకల్లు పట్టణంలో 6,036 మంది లబ్ధిదారులకు రూ.11.32 కోట్లు, మండలంలోని 2,792 మంది లబ్ధిదారులకు రూ.5.23 కోట్ల విలువ చేసే మెగా చెక్కులను ఆయన అందజేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ భవాని అధ్యక్షతన జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ జగనన్న అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. వైఎస్సార్ చేయూత పథకం మహిళలకు కొండంత అండ అని, ఈ నిధుల వినియోగం ద్వారా అక్కచెల్లెమ్మలు ఆర్థికంగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజా సంక్షేమమే పరమావధిగా భావించి ఎన్నికల్లో ఇచ్చిన 99 శాతం హామీలను అమలు చేసిన జగనన్నకు మరోసారి మీ చల్లని దీవెనలందించాలని ఆయన కోరారు. 2014 ఎన్నికల వేళ తిరుపతి వెంకన్న సాక్షిగా టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి ప్రజలకిచ్చిన హామీలన్నీ అమలు చేయకుండా పంగనామాలు పెట్టారు. ఇలాంటి మోసగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ మైమూన్, ఎంపీపీ మాధవి, కమిషనర్ వెంకటరమణయ్య, ఎంపీడీఓ శ్రీకాంత్‌చౌదరి, కౌన్సిలర్లు, కోఆప్షన్‌సభ్యులు, మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఆర్బీకేల ప్రారంభోత్సవం

మండలంలోని నక్కనదొడ్డి, వైటీ చెరువు గ్రామాల్లో రూ.47.08 లక్షలతో ప్రభుత్వం నిర్మించిన రైతు భరోసా కేంద్రాలను ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి సోమవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ ప్రజల వద్దకే పాలన తీసుకురావాలన్న సంకల్పంతో సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారన్నారు. నిరంతరం ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలు అండగా నిలిచి మరోసారి ఆయనను ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బీవీ మాధవి, జెడ్పీటీసీ కదిరప్ప, జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి సుంకన్న, పార్టీ మండల కన్వీనర్ మోహన్‌రావు, పోలింగ్ బూత్ కన్వీనర్ రాము, నక్కనదొడ్డి సర్పంచ్ వరలక్ష్మి, అర్జునప్ప, ఎంపీటీసీ చిన్న ఆంజనేయులు, శ్రీనివాస్ సాగర్, వెంకటేశులు, కొట్టాల కాశీం, వైటీ చెరువు నాయకులు కోఆప్షన్ సభ్యుడు సిపాయి బాషా, గోవిందు, జయ్యన్న, దశరథ, ఆదెప్ప, పక్కీరప్ప, నరసప్ప, నాగన్న, ఫీల్డ్ అసిస్టెంట్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

మరోసారి వైఎస్సార్‌సీపీని గెలిపించండి



మహిళలకు వైఎస్సార్ చేయూత మెగా చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్



వైఎస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్

గుత్తి: మరోసారి వైఎస్సార్ సీపీని ఆదరించి, గెలిపించాలని గుంతకల్లు ఎమ్మెల్యే వై. వెంకటరామిరెడ్డి మహిళలకు సూచించారు. గుత్తి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌యార్డులో సోమవారం వైఎస్సార్ చేయూత నాలుగో విడత సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో రూ. 75 లక్షలతో నిర్మించిన వైఎస్సార్ అగ్రి ల్యాబ్ టెస్టింగ్ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అలాగే జంగాల కాలనీ శివారులో రూ. 90 లక్షలతో నిర్మించిన వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్ భవనాన్ని ప్రారంభించారు. అంతకుముందు. గుత్తి, గుత్తి మండలానికి చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ , మైనార్టీ మహిళలకు నాలుగో విడతలో మొత్తం 4,489 మందికి వైఎస్సార్ చేయూత పథకం ద్వారా మంజూరైన రూ. 8,41,70,000 మెగా చెక్కును ఎమ్మెల్యే మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్ మహిళా సాధికారత కోసం ఎంతో శ్రమిస్తున్నారన్నారు. ప్రతిపక్ష నాయకుల మాటలు విని మోసపోవద్దన్నారు. కార్యక్రమాల్లో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నూర్ బీ, ఎంపీపీ విశాలాక్షి, మున్సిపల్ వైస్ చైర్మన్ బిందె వరలక్ష్మి, వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ సునీలా యాదవ్, వన్నేదొడ్డి సర్పంచు బేడల లక్ష్మీదేవి, పామిడి ఎంపీపీ భోగాతి మురళీధర్‌రెడ్డి, పట్టణ, మండల కన్వీనర్లు పీరా, గోవర్ధన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ, జెడ్పీటీసీలు కోనా మురళీధర్‌రెడ్డి, ప్రవీణ్ కుమార్‌యాదవ్, నాయకులు రాజ్‌కుమార్ రెడ్డి, బేడల వెంకటరాముడు, ఎల్లారాముడు, అశ్వ మారెన్న, రామసుబ్బారెడ్డి పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు శ్రీదేవి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు, ఏడీఏ వెంకటరాముడు, వైద్యుడు విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

'పొత్తు ధర్మాన్ని టీడీపీ పాటించాలి'

గుంతకల్లుటౌన్: టీడీపీ అధినేత చంద్రబాబు పొత్తు ధర్మాన్ని పాటించాలని బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ బండారు కృష్ణమూర్తి, పార్టీ జిల్లా కార్యదర్శి విశ్వనాథ్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక బీజేపీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. గతంలో టీడీపీ, బీజేపీ, జనసేన పొత్తులో భాగంగా గుంతకల్లు అసెంబ్లీ సీటును బీజేపీ అభ్యర్థికి కేటాయించినప్పటికీ టీడీపీ అధినేత చంద్రబాబు పొత్తు ధర్మానికి తూట్లు పొడిచి టీడీపీ అభ్యర్థికి కూడా బీ-ఫారమ్ ఇచ్చి బీజేపీకి అన్యాయం చేశారని విమర్శించారు. ఇలాంటి తప్పిదం మరోసారి చేయొద్దని వారు విజ్ఞప్తి చేశారు. పొత్తులో భాగంగా ఈసారి గుంతకల్లు సీటును బీజేపీకి కేటాయించాలని కోరారు. బీజేపీ పట్టణ అధ్యక్షుడు వడ్డేరమేష్, నాయకులు మహేష్, వెంకటేశ్వర్లు, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

జగనన్నను మరోసారి ఆశీర్వదించండి



కాలనీ వాసులతో మాట్లాడుతున్న కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి

తాడిపత్రిటౌన్: జగనన్నను మరోసారి ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ నాయకుడు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి కోరారు. పట్టణంలోని గన్నెవారిపల్లెకాలనీలో సోమవారం ఆయన ఇంటింటా ప్రచార కార్యక్రమం నిర్వహించారు. సంక్షేమ ప్రభుత్వం కొనసాగాలంటే మరోసారి జగనన్న ముఖ్యమంత్రిగా కొనసాగాలన్నారు. వలంటీర్ వ్యవస్థ ద్వారా సంక్షేమ పథకాలు నేరుగా ఇంటికే అందించిన ఘనత వైఎస్సార్‌సీపీకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ కాలనీ ఇన్‌చార్జ్ ప్రదీప్‌రెడ్డి, ఎంపీటీసీ రవికుమార్, నాయకులు చింబిలి బాజ్జీనాయుడు, ప్రభాకర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, ప్రణయ్‌కుమార్, ప్రభాకర్, నాగేంద్ర, సతీష్, శివ, కుళబ్లాయప్ప, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

యువత ఓట్లపై దృష్టి పెట్టండి

తాడిపత్రిరూరల్: యువత ఓట్లపై దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే తనయుడు హర్షవర్ధన్‌రెడ్డి సూచించారు. స్థానిక కార్యాలయంలో సోమవారం సాయంత్రం పార్టీ నాయకులతో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడూ పోలింగ్ కేంద్రాల పరిధిలోని కమిటీల ద్వారా ఇంటింటికీ వెళ్లి ఓటర్లను చైతన్య పరచాలన్నారు. మొదటిసారి ఓటు హక్కు వినియోగించే వారికి పార్టీ విధివిధాలను వివరించి ఆకట్టుకోవాలన్నారు. వృద్ధులు, మహిళలు, ఇతర వర్గాలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా పనిచేయాలన్నారు.

ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు



పెద్దపప్పూరు మండలం చాగల్లులో కరపత్రాన్ని అందజేస్తున్న కేతిరెడ్డి సాయి ప్రతాప్ రెడ్డి

యాడికి(పెద్దపప్పూరు): సీఎం జగన్ పాలనలో ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు అందాయని వైఎస్సార్‌సీపీ నాయకుడు కేతిరెడ్డి సాయిప్రతాప్ రెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం పెద్దపప్పూరు మండలంలోని చాగల్లు గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. ఆయన మాట్లాడుతూ మేనిఫెస్టోలో ప్రకటించిన 99 శాతం హామీలను సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అమలు చేశారన్నారు. అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకుందామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అమర్‌నాథ రెడ్డి, మాజీ ఎంపీపీ రామ్మూర్తి రెడ్డి, నాయకులు రఘునాథరెడ్డి, రవి ప్రసాద్ రెడ్డి, వేమనాథరెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, వాసుదేవరెడ్డి, జనార్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తాడిపత్రిరూరల్: పట్టణంలోని 6వ వార్డులో సోమవారం ఎమ్మెల్యే తనయుడు సాయి ప్రతాప్ రెడ్డి పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి నవరత్నాల పథకాలను వివరించారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి ఓటు వేయాలని కోరారు.

సంక్షిప్త సమాచారం

వైఎస్సార్‌సీపీని గెలిపించండి



ప్రచారంలో పాల్గొన్న ముస్లిం నాయకులు

తాడిపత్రిరూరల్: పట్టణంలోని పలు ప్రాంతాల్లో సోమవారం ముస్లిం నాయకులు ప్రచారం చేశారు. అంతకుముందు కెనరా బ్యాంకు సమీపంలోని దర్గాలో ప్రార్థనలు జరిపారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వారికి వివరించారు. నవరత్నాల ద్వారా అందుతున్న పథకాలను తెలిపారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేసుకుందామన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి ఓటు వేసి గెలిపించాని కోరారు. నాయకులు జావేద్, జాలాన్, అయూబ్ పాల్గొన్నారు.

రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

గార్లదిన్నె: శింగనమల మండలం తరిమెల నుంచి అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను సీజ్ చేసి, కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మహమ్మద్ గౌస్ తెలిపారు. సోమవారం ఎస్ఐ మాట్లాడుతూ తరిమెలకు చెందిన డి.గణేష్, కె.గణేష్ పెన్నానది నుంచి ట్రాక్టర్లలో అనుమతి లేకుండా ఇసుక తరలిస్తుండగా పామినేపాళ్యం వద్ద ట్రాక్టర్లు పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించామన్నారు. ఇద్దరిపై కేసు నమోదు చేసి భూగర్భ, జలవనరుల శాఖ వారికి అప్పగించామన్నారు. ఎవరైనా అక్రమంగా ఇసుక తరలిస్తే కేసు నమోదు చేస్తామని ఎస్ఐ హెచ్చరించారు.

సేవా గుణం అలవర్చుకోవాలి

పెద్దవడుగూరు: ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకోవాలని పెద్దవడుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు శ్రీనివాసబాబు, అమర్‌నాథ్, మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాల రామాంజనేయులు అన్నారు. సోమవారం స్థానిక ఆస్పత్రి లో గర్భిణులకు, బాలింతలకు మాల మహానాడు నాయకుడు భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బస్సులో బంగారు ఆభరణాలు చోరీ

గార్లదిన్నె: ఆర్టీసీ బస్సులో 10 తులాల బంగారు ఆభరణాలు చోరీ జరిగిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల వివరాల మేరకు శింగనమల మండలం నాగులగుడ్డం గ్రామానికి చెందిన నవీన్‌కుమార్.. భార్య మనీషాతో కలసి గత నెల 27న మధ్యాహ్నం గార్లదిన్నెకి వచ్చి డోన్ వెళ్లడానికి గుత్తి డిపోనకు చెందిన ఆర్టీసీ బస్సు ఎక్కారు. మధ్యాహ్నం 3 గంటల సమయంలో గుత్తిలో బస్సు దిగి డోన్ వెళ్లడానికి మరో బస్సు ఎక్కారు. సాయంత్రం 4.30 గంటలకు డోన్‌లో బంధువులు ఇంటికి వెళ్లిన తర్వాత బంగారు నగలు కనిపించక పోవడంతో ఆందోళన చెందారు. ఈ మేరకు వారు గార్లదిన్నె పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. చోరీపై విచారణ చేస్తున్నామని ఎస్ఐ మహమ్మద్ గౌస్ తెలిపారు.

ముగిసిన కోన రామలింగేశ్వరుడి బ్రహ్మోత్సవాలు



పల్లకీ ఉత్సవానికి హాజరైన భక్తులు

యాడికి: మండలంలోని కోనసుప్పలపాడు గ్రామ సమీపంలోని కోన క్షేత్రంలో శివరాత్రి పండుగను పురస్కరించుకుని కోన రామలింగేశ్వర స్వామి తిరునాల వైఎస్సార్‌సీపీ నాయకులు కోనా జగదీశ్వర రెడ్డి, కోనా వెంకటశివారెడ్డి ఆధ్వర్యంలో కోనుప్పలపాడు, ఓబుళాపురం గ్రామస్తులు నాలుగు రోజులు వైభవంగా నిర్వహించారు. సోమవారం చివరి రోజు వసంతోత్సవంతో రామలింగేశ్వరుడి బ్రహ్మోత్సవాలు ముగిశాయి. ఈ సందర్భంగా పార్వతీ సమేత రామలింగేశ్వర ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించిన పల్లకీలో ఓబుళాపురం, కోనుప్పలపాడు గ్రామాల్లో ఊరేగించారు. వేడుకలను తిలకించేందుకు చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన కబడ్డీ పోటీల్లో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన క్రీడాకారులకు వైఎస్సార్‌సీపీ నాయకుడు బాల గంగయ్య రూ.3 వేలు, రూ.2 వేలు అందజేశారు. కార్యక్రమంలో రవికుమార్ రెడ్డి, శంకర్ రెడ్డి, బాబు తదితరులు పాల్గొన్నారు.